కర్నూలు | నంద్యాల వార్త

24 నవంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

మన గ్రామాలు అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరుటౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త : గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అభివృద్ధి అనే మాటకు దూరంగా ఉన్న మన గ్రామాలు తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చెందాలని, గ్రామాల అభివృద్ధికి అధికారులు, గ్రామ సర్పంచ్‌లు నిర్ణయాలు తీసుకునేందుకు మండల సమావేశం ఎంతగానో తోడ్పడుతుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ఎమ్మెల్యే జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. అయా గ్రామాల సర్పంచ్‌లు సంబంధిత అధికారులను కలిసి ఎక్కడెక్కడ రహదారుల నిర్మాణం చేపట్టాలనే విషయాలపై చర్చించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ప్రాంతాల్లో ఈ రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు సైతం మధ్యలోనే నిలిచిపోయాయని, వాటి నిర్మాణాలు కూడా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. పక్కాగృహాల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. తాగునీటి విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదేశించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకే దక్కుతుందన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా గ్రామాల అభివృద్ధి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మా భూమిని రిసర్వే చేసి.. మాకు న్యాయం చేయండి

- లంచం ఇస్తే రిసర్వే,అడంగల్ ఎక్కిస్తామన్నారని బాధితరైతులు ఆరోపణ
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన రైతు కుటుంబం

గోనెగండ్ల నవంబరు 23 ప్రభాతవార్త
మా భూమిని మారు రిసర్వే చేసి అడంగల్ ఎక్కించమని గ్రామ సచివాలయ ఉద్యోగులను అడిగితే లంఛం ఇస్తే పని చేస్తామని చెబుతున్నారని మాకు న్యాయం చేయాలని కోరుతూ తిప్పనూరు గ్రామ రైతులు మాదన్న, నల్లన్న, అయ్యస్వామి, మధు,కళ్యాణి,కన్నయ్య ఆరోపించారు.శనివారం గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్న నిర్వ హించారు. తిప్పనూరు సచివాలయ ఉద్యోగులకు వ్యతిరేఖంగా నినాధాలు చేశారు.ఈ సందర ్భంగా రైతులు మాట్లాడుతూ తిప్పనూరు గ్రామ పరిధిలోని 465/1 సర్వే నెంబరులో 6ఎకరాల 39 సెట్లు ఉంది.మాల మాదక్క పేరు మీద 3.19 ఎకరాలు,ఆయ్యస్వామి పేరుమీద 1.60ఎకరాలు పెద్ద మునిస్వామి పేరుమీద 1ఎకరం,దస్తగిరి పేరుమీద 20 సెంట్లు చిన్నస్వామి పేరుమీద 20సెంట్లు,పద్మవతి పేరుమీద 20సెంట్లు,భూమి ఉంది.అయితే గత వైసీపీ ప్రభుత్వంలో జరిపిన రిసర్వేలో భూములే తప్పుగా పడ్డాయి.ఆదే విధంగా అడంగల్‌లో కూడా ఎక్కించారు.అయితే తప్పులు పడ్డ భూమిని సరిచేసి మళ్లి రిసర్వే చేసి మా భూములు మాకు ఇవ్వమంటే సచివాలయ ఉదో ్యగులు డబ్బులు అడుగుతున్నారని వారు ఆరో పించారు. ఇప్పటికైన తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహాశీల్దార్ కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు.ఇందుకు స్పందించిన తహశీల్దార్ విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీఇచ్చారు.దీంతో రైతులు శాంతించారు.

18 ఏళ్లు నిండుతున్న యువత.. ఓటు నమోదు చేసుకోవాలి

: ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, నవంబరు 23, ప్రభాతవార్త : వచ్చే జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్లు నిండుతున్న యువత ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం "స్పెషల్ సమ్మరీ రివిజన్2025" లో భాగంగా కర్నూలు అర్బన్ పరిధిలోని స్థానిక ఎస్టీబిసి కళాశాలలోని 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే (ప్రత్యేక ఓటరు నమోదు) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్2025 లో భాగంగా శని, ఆది వారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంద

న్నారు.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగా ఓటరు నమోదు తో పాటు తొలగింపులు, పేరు, చిరునామా మార్పు కోసం బిఎల్వో లకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.. ఎస్టీబిసి కళాశాలలోని 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే ను పరిశీలించి, ఫారం6, ఫారం7, ఫారం8 ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయి ? తాత్కాలికంగా షిఫ్ట్ అయిన వారిని ఏ ఫామ్ ద్వారా షిఫ్ట్ చేస్తారు ? శాశ్వతంగా షిఫ్ట్ అయ్యే ఓటర్లను ఏ ఫామ్ ద్వారా వారిని బదిలీ చేస్తారు ? డెత్ కేసులకు సంబంధించి ఏ ఫారం ద్వారా వారిని తొలగిస్తారు ? అదే విధంగా సమ్మరీ రివిజన్ లో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అని కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డెత్ కేసులకు సంబంధించిన ఓటర్ల తొలగింపులో డెత్ సర్టిఫికెట్, ఇంటి పక్కన ఉన్న వారి పంచనామా అన్నీ జాగ్రత్తగా తీసుకొని వెరిఫై చేసుకొని వారిని తొలగించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్టీబిసి కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.ప్రశాంతి సామ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ అధికారులకు పైసలిస్తేనే.. పని జరుగుతుంది..!

- విద్యుత్ స్థంబాన్ని మార్చడానికి డబ్బులు డిమాండ్ చేసిన లైన్‌ఇన్‌స్పెక్టర్,కాంట్రాక్టర్

పత్తికొండ,నవంబరు 23,ప్రభాతవార్త పట్టణంలో విద్యుత్ అధికారులకు పైసలిస్తేనే పనులు జరుగుతున్నాయని పట్టణంలోని శ్రీ రాముల పేట కాలనీకి చెందిన గాజుల పార్వతి ఆరోపించింది. శుక్రవారం పత్తికొండకు వచ్చిన జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు ఆమె విద్యుత్ అధికారుల తీరుపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ఇంటి ముందు రోడ్డు పక్కన గతంలో కరెంటు స్థంభం ఉండేదని దాదాపు 2సం॥ల క్రితం రాత్రి సమయంలో గుర్తుతెలియని ఓ వాహనం ఢీకొని విద్యుత్ స్థంభం విరిగిపోయిందన్నారు. దానికి మేము సిమెంటు వేసి బైండింగ్ వైరు చుట్టి పని జరుపుకున్నామని ఇప్పుడు ఆ స్థంభం వంగిపోయి వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉందన్నారు. ఏదైన ప్రమాదం జరుగకముందే విద్యుత్ స్థంబాన్ని మార్చాలని విన్నవించినా పెడచెవిన పెట్టారన్నారు. ఈ విషయం విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకెళ్లామని కానీ ఇంతవరకు పట్టించుకోలేదని వాపోయింది. విద్యుత్ స్థంబాన్ని మార్చాలని లైన్‌మెన్,లైన్ ఇన్‌స్పెక్టర్,కాంట్రాక్టర్‌ను అడిగితే దాదాపు 50వేలు డిమాండ్ చేస్తున్నార న్నారు. నాకు అంత స్థోమత లేదన్నారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే విద్యుత్ ఏఈకి తెలియజేసినా ఏఈ పట్టించుకోవడం లేదని దీంతో కలెక్టర్‌ను సంప్రదించినట్లు ఆమె తెలిపారు. కావున శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్థంబాన్ని మార్చి కొత్త విద్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ప్రజల సమస్యలను పరిష్కరించలేని సమావేశాలెందుకు ..?

- అధికారులతో సభ్యుల సూటి ప్రశ్న

**గూడూరు,నవంబర్ 23, ప్రభాతవార్త ఃఃః

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

– హెల్పింగ్‌హ్యాండ్స్,జర్నలిస్టులు,వెల్దుర్తి సేవా సమితి సంయుక్తంగా దుప్పట్లు పంపిణీ

వెల్దుర్తి,నవంబర్23,ప్రభాతవార్త

ఎముకలు విరిచే చలితో నిరుపేదలు,అభాగ్యులు,వృద్దులు ఇబ్బందులు పడుతుండడం చూసి చలించిపోయిన హెల్పింగ్‌హ్యాండ్స్,జర్నలిస్టులు,వెల్దుర్తి సేవా సమితి సంయుక్తంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టింది.ఈ సందర్భంగా హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,జర్నలిస్టు సంఘం నాయకులు,వెల్దుర్తి సేవా సమితి సభ్యులతో కలిసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.సమాజంలో ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న వారిని ఏదో ఒక విధంగా తమ వంతు సహాయం చేయాలని ఆయన కోరారు.దీంతో వారికి మేలు చేసిన వారవుతారన్నారు.లేని వారికి సహాయ పడే ప్రతి ఒక్కరికి ఆ భగవంతుని ఆశీస్సులు లభిస్తాయన్నారు.

అగ్రహారం ఆంజనేయస్వామి కార్తీక దీపోత్సవ కార్యక్రమం

హోళగుంద, నవంబర్23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన హోళగుంద గ్రామానికి కొద్ది దూరంలో ఉన్నా అగ్రహారం ఆంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాసంలో పదవ కార్తీక దీపోత్సవ కార్యక్రమం అశేష జనవాహిని మధ్య ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణంలో 5001 కార్తీక దీపాలు భక్తులు వెలిగించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆంజనేయస్వామికి ఆకుపూజా, మహా మంగళహారతి అలాగే తదితర విశేష పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన, ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఘనంగా సత్యసాయిబాబా 99వ జయంతి ఉత్సవాలు

– భక్తులకు,ప్రజలకు అన్నదానం ఏర్పాటు...

వెల్దుర్తి,నవంబర్23,ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణంలోని సత్యసాయి మందిరంలో సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తి సత్యసాయిబాబా 99వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవ, నగరసంకీర్తన అనంతరం సత్యసాయి మందిరంలో స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.పతాక ఆవిష్కరణ చేపట్టారు.రామాలయం ఆవరణలో అన్నదానం ఏర్పాటుచేసి భక్తులందరికి వడ్డించారు.అదేవిధంగా సత్యసాయి ప్రైవేట్ పాఠశాలలో సైతం సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు పారిశ్రామికవేత్త,సత్యసాయి భజనమండలి అధ్యక్షులు టి.సాయిప్రసాద్ చేతుల మీదుగా స్కూల్ కరస్పాండెంట్ జి.వి.రమణయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి భజనమండలి అధ్యక్షులు టి.సాయి ప్రసాద్, కమిటీసభ్యులు ఓంగోలుసాయి, సురేష్‌యాదవ్,జి.వెంకటరమణయాదవ్, జి.రమణాచలం, జలప్రతాప్ ,సుంకన్న,హుస్సేన్,జనార్ధన్,హెచ్ఎం గఫూర్,ఉపాధ్యాయులు మహాబూబ్‌బాష పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మండల స్పెషలాఫీసర్

సిబెళగల్, నవంబర్23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిబెళగల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లోని మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషలాఫీసర్ శ్యామలా పరిశీలించారు. శనివారం ఆమె పాఠశాలకు చేరుకుని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అలాగే తగిన పరిమాణంలో భోజనం పెడుతున్నారా లేద అన్న విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా మెనూ ప్రకారం భోజనం అందివ్వాలని, మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం సరిగా ఉందని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు మంచి బోధన చేయాలని, విద్యార్థులకు చేస్తున్న బోధన తీరును ఆమె పాఠశాల హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆమె పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె వార్డెన్‌కు సూచించారు. అలాగే హాస్టల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాణెమ్మ, ఏవో శ్రీనివాసులు, ఎస్ఎంసీ చైర్మన్ ముందరింటి గోవిందు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఫుట్ బ్రిడ్జిని నిర్మించండి

హోళగుంద, నవంబర్23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన హోళగుందలోని సబ్ డివిజన్-1 పరిధిలోని ఎల్లెల్సీ కాలువ మీద ఉన్న ఫుట్ బ్రిడ్జిని నిర్మించాలని రైతులు, గ్రామ ప్రజలు కోరారు. ఫుట్‌బ్రిడ్జి పై గడ్డి నెత్తి పై మోసుకువస్తున్న యువకుడు కాలుజారి గాయాలు పాలయ్యారన్నారు. గతంలో కూడా ఇలా ఉంటే ఎస్డీపీ పార్టీ తరుపున మరమ్మతులు చేయించారన్నారు. గత కొంత కాలంగా ఎల్లెల్సీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫుట్‌బ్రిడ్జి గ్రామానికి దగ్గరగా ఉన్న బ్రిడ్జి పై రద్దీ ఎక్కువగా ఉండడంతో అక్కడక్కడ రంధ్రాలు ఏర్పడి కాళ్లు లోపలికి పోతున్నయన్నారు. చిన్నపాటి గాయాలై ప్రమాదం తప్పిందని దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని ఎల్లెల్సీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్డీపీఐ సభ్యులు రహంతుల్లా, ఆరిఫ్, సలాం, అబ్రార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్లిక మండలి నూతన కమిటి ఎన్నిక

: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కమిటి

ఆత్మకూరు,నవంబర్23,ప్రభాతవార్త: మల్లిక మండలి నూతన కమిటిని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందని మల్లిక మండలి ఏపిఎం ఉమామహేశ్వరమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఆత్మకూరు మల్లిక మండలి జనరల్ బాడి సమావేశం నిర్వహించి నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యక్షులు జి.అనుసూయమ్మ, ఉపాధ్యాక్షులు వై.మల్లికమ్మ, కార్యదర్శి శిరిషా, ట్రెజరర్ బ్రమరాంభలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సంఘాల లీడర్లు, సీసీలు, అకౌంటెంట్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

అవుకు, నవంబర్23, ప్రభాతవార్త: అవుకు పట్టణంలోని కోట వీధిలో వెలసిన అతి పురాతన ఆలయమైన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో కార్తీక మూడవ శనివారం సందర్భంగా కార్తీక దీపం మరియు జ్వాలా తోరణాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు ఆలయానికి చేరుకుని దీపాలను వెలిగించారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం 365 ఒత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తే రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని చూసిస్తాయని మహిళల విశ్వాసం. అనంతరం జ్వాలా తోరణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడం సతీష్ కుమార్, మేడం రవిశంకర్, వేటూరి రమణ, బాలరాజు, సన్నిది శ్రీనివాసులు(ఫోటో), చెన్నకేశవస్వామి భజన బృందం సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

హోళగుంద, నవంబర్23, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు అయ్యలప్ప, లక్ష్మన్న, ఉరుకుందప్ప, పక్కీరప్పలు అన్నారు. శనివారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో రూ.15లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు గ్రామంలో రూ.15లక్షలతో నూతనంగా స్థానిక బస్టాండ్ నుండి సచివాలయం వరకు రోడ్డు, డ్రైనేజీ అలాగే గ్రామంలోని అవసరమున్నచోట సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నరన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం మన అదృష్టమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ యమునప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరి, ఏఈ రవి, గుబ్బలి లక్ష్మన్న, పక్కీరప్ప, ఉరుకుందప్ప, అయ్యలి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ డిబేట్ పోటీలలో పద్మావతి హై స్కూల్ విద్యార్థుల ప్రతి భ

పదో తరగతి విద్యార్థులను అభినందించిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్

ఆత్మకూరు నవంబర్ 23 ప్రభాతవార్త : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన పలు రకాల పోటీలలో శ్రీ పద్మావతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ చాటి జిల్లా స్థాయి క్విజ్ డెబిట్ పోటీలలో చరిత్ర సృష్టించారని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పి.ఆశ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని పద్మావతి హై స్కూల్ నందు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు 10వ తరగతి చదువుతున్న సాయిగుణ,అశ్విత అనే విద్యార్థినులు డిబేట్ పోటీలలో మొదటి బహుమతిని సాధించారని తెలిపారు. 9వ తరగతి చదువుతున్న చందన అనే విద్యార్థిని క్విజ్ పోటీలలో మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అవడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లాలోని హోలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం జరిగిందని తెలిపారు విద్యను అభ్యసిస్తూ మరోవైపు రాజ్యాంగం బాలలకు కల్పించిన హక్కులను క్రమశిక్షణతో కూడిన విద్యా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరే విధంగా సమాజంలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా విద్యను అందిస్తున్నామని వివరించారు తల్లిదండ్రులకు గురువులకు పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు తీసుకువచ్చిన బహుమతుల ఎంతో గౌరవ ప్రధాని అందించాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తుజావలి, సురేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెసరవాయి ఉప సర్పంచ్ పదవికి రాజీనామా

– ఉప సర్పంచ్ రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓకు అందజేత

గడివేముల, నవంబర్23, ప్రభాతవార్త; గడివేముల మండలంలోని పెసరవాయి గ్రామ ఉప సర్పంచ్ సాయిసుధ తన ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపే పత్రాన్ని గడివేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారంనాడు ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఈఓపీఆర్‌డీ మహిధర్‌రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వాసుదేవగుప్తా మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో పెసరవాయి గ్రామ ఉప సర్పంచ్‌గా సాయిసుధ తన ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేశారని, వార్డు మెంబర్‌గా కొనసాగుతానని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసరవాయి గ్రామ సర్పంచ్ శేఖర్, గ్రామ వైసీపీ నాయకుడు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

– అను ఆసరా అసోసియేషన్

ఆలూరు రూరల్, నవంబర్23, ప్రభాతవార్త: ఆలూరు ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులతో నెహ్రూ యువ కేంద్ర సంఘటన కేంద్ర మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో భాగంగా డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ కో ఆర్డినేటర్ రాహుల్‌రెడ్డి మరియు ప్రిన్సిపాల్ జయన్నలు మాట్లాడుతూ మత్తు పదార్థాలతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులతో మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రరిణామాల పై అవగాహన కల్పించారు. యువత మేల్కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారు అన్నారు. మత్తుపదార్థాలతో జీవితాలు బుగ్గిపాలు చేసుకోకుండా చైతన్యంగా ఉండాలని డ్రగ్స్, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వలంటీర్లు పవన్ కుమార్, అంజనమ్మ, అరుణ్ కుమార్, మేఘనాథ్, అను ఆసరా యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

హైకోర్టు బెంచ్,లోకాయుక్త కోర్టు ఏర్పాటు చేయడంపై హర్షం

మద్దికెర,నవంబరు 23,ప్రభాతవార్త

కర్నూలులో రాష్ట్ర హైకోర్టు బెంచ్,లోకాయుక్త కోర్టు ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెదేపా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచ్,లోకాయుక్త కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ఏదైనా చెబితే చేసి చూపించే మనస్థత్వం ఉన్న వ్యక్తి అలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో మండలాన్ని మరింతగా అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు స్వాధీనం

ఆలూరు రూరల్, నవంబర్23, ప్రభాతవార్త: ఆలూరుకు పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి రోజు కార్మికులను గూడ్స్ వాహనంలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుపోతుండడంతో ఆ వాహనాలను తనిఖీ చేయగా ఒక్కొక్క గూడ్స్ వాహనంలో 50 మంది నుండి 70మంది దాకా తరలిస్తుండడంతో వెంటనే వాటి పై ఎస్ఐ దిలీప్ కుమార్ కేసు నమోదుచేసి కోర్టుకు తరలించారు. అలాగే ఐదు మంది ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ మరొకసారి ఇలా పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే ఆటోను సీజ్‌చేసి లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. అలాగే కార్మికులకు కూడా కౌన్సిలింగ్ ఇస్తూ మీరు కూడా ఇలా వాహనాల్లో పరిమితికి మించి ఎక్కితే ఏదైనా జరగరని సంఘటన జరిగితే మీ కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోతాయంటూ ఎస్ఐ సూచించారు. అలాగే ఇంకొకసారి మీరు ఇలా వచ్చారంటే మీ పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారిని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినీలు చదువులో రాణించాలి

– ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ

ఆదోనిలీగల్, నవంబర్23, ప్రభాతవార్త; విద్యార్థినీలు చదువులో రాణించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఆదోని రెండో అదనపు జిల్లా కోర్టు జడ్జి పి.జె.సుధ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని వైఎస్సార్ నగర్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినీల యోగ క్షేమాలు, చదువుల గురించి, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఇంకా ఏవైనా మెరుగైన సదుపాయాలు అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని విద్యార్థినీలకు సూచించారు. అనంతరం పట్టణంలోని స్పెషల్ సబ్‌జైలును సందర్శించారు. అక్కడ ఖైదీల వివరాలను, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యా సహాయ గురించి ఖైదీలకు తెలియజేశారు. ఖైదీలు సత్ప్రవర్తనను కలిగి ఉండాలన్నారు. జడ్జి వెంట జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్ ఉన్నారు.

కార్మిక కర్షక మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

–ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

కొత్తపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్తః రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక హక్కుల కోసం నంద్యాల జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జరిగే మహాప్రదర్శనలో ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు దేవకుమార్ విజ్ఞప్తి చేశారు. వారు శనివారం మండలంలోని సింగరాజుపల్లె, చిన్న గుమ్మడాపురం,ముసలిమడుగు గ్రామాల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కార్మిక కర్షకులకు ఇచ్చిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తు సంపన్నుల ప్రయోజనాల కొరకు పనులు చేస్తున్నాయన్నారు. వ్యవసాయంపై అధారపడి జీవిస్తున్న అత్యధిక ప్రజానికంపై కార్మికుల హక్కులపైన దాడిచేస్తున్నాయి. స్వామినాధన్ కమిషన్ సిఫారసులు అమలుచేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు తప్ప అచరణలో అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ రంగాన్ని కార్పొరేటర్లకు కట్టబెడుతూ కార్మికుల హక్కులపై దాడిచేస్తుంది. అందుకే నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మహాప్రదర్శన నిర్వహించాలని ఏపీ వ్యవసాయ కారి్మక సంఘం సిఐటియు పిలుపునిచ్చాయి. ఈనెల 26న నంద్యాల నూనెపల్లి బ్రిడ్జి నుండి ఉదయం 10 గంటలకు మహాప్రదర్శన ప్రారంభం అవుతుందని కొంతపల్లి మండల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, సంసోను, ఏసేపు, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు తమ సమస్యలపై పోరాడి హక్కులను పరిరక్షించుకోవాలి..!

:– ఎస్ఐ దిలీప్‌కుమార్,మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి అలివేలమ్మ

ఆలూరు,నవంబరు 23,ప్రభాతవార్త

విద్యార్థినీలు,మహిళలు తమ సమస్యలపై పోరాడి హక్కులను పరిరక్షించుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ అన్నారు. ఈ నెల 25న స్త్రీల హక్కుల పరిరక్షణ,మహిళ హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఐద్వా,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఆలూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళల భద్రతా రక్షణ-మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలి,మహిళలు,పసిపిల్లలపై జరిగే అత్యాచారాలు,దాడులను అరికట్టాలి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఆలూరు ఎస్ఐ దిలీప్‌కుమార్,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ,మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి అలివేలమ్మలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై హింస పెరిగిపోతోందని మద్యం,మత్తు పదార్థాలను సేవించి వికృత చేష్టలు చేస్తున్న మానవ మృగాలను ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ప్రతిరోజు మహిళలపై,చిన్నారులపై హింస పెరుగుతుందని రోజుకు 26అత్యాచారాలు జరుగుతూ సగటున గంటకి 49నేరాలు మహిళలపై జరుగుతున్నాయని అన్నారు. వీటన్నింటికి విద్యార్థులు,యువత,పెద్దలు సెల్‌ఫోన్‌లు చూడటం,మద్యం,డ్రగ్స్ సేవించి చెడు అలవాట్లు చేసుకుని హత్యాచారాలు,హత్యలు,ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలను రక్షించాల్సిన చట్టాలు ధనవంతులకు,అధికారపక్ష నాయకులకు చుట్టాలుగా మారుతున్నట్లు తెలిపారు. అడ్వకేట్ షాకీర్, పాఠశాల ఉపాధ్యాయులు గిరయ్య,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పద్మ,కోశాధికారి సుజాత, మండల అధ్యక్షురాలు శేఖన్‌బీ,నాయకురాలు గౌసియా,రాధమ్మ,డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఉమేష్,నాయకులు బోటయ్య,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో బాలికల అభివృద్ధికి ఆటంకం

:–మంత్రాలయం సిడిపిఓ నాగమణి

రచ్చుమర్రి(మంత్రాలయం),నవంబర్ 23,ప్రభాతవార్త: సమాజంలోని తల్లిదండ్రులు బాలికలకు బాల్య వివాహాలు చేయడంతో బాలికల అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుందని సిడిపిఓ నాగమణి అన్నారు.శనివారం మండల పరిధిలోని రచ్చుమర్రి మోడల్‌స్కూల్‌లో కిషోరి వికాస ం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆడపిల్ల పుట్టడం ఓ అదృష్టంగా భావించాలన్నారు.ఆడపిల్లను బరువు అనుకోకుండా బాధ్యత అనుకొని పెంచాలన్నారు.బాలికలకు యుక్తవయసు వచ్చేవరకు వివాహాలు చేయకూడదన్నారు.బాల్య వివాహాలు చేయడం ద్వారా బాలికల కలలు కలలుగానే మిగిలిపోతాయన్నారు.బాల్య వివాహాలతో బాలికలకు విద్య,రక్షణ,ఆరోగ్యం,అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు.కావున ఎవరుకూడా బాలికలకు బాల్య వివాహాలు చేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ్ భాగ్యలక్ష్మిభాయి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండోలో ఆరుణోదయ స్కూల్‌కు గోల్డ్‌మెడల్

ఆళ్లగడ్డ, నవంబర్ 23, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీఆరుణోదయ యూపి స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో విజేతలుగా నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. గోల్డ్‌మెడల్‌సాధించిన 6వ తరగతి విద్యార్థి పఠాన్ అయినియా, 3వ తరగతి విద్యార్థిని పఠాన్ ఆయానాలు ఈనెల 29న హర్యాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో తైక్వాండో పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున సందరా భన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రైవేట్‌పాఠశాల యాజమాన్యం సంఘం అధ్యక్షులు ఆరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ పి అమీర్ బాషా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డిచేతుల మీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. అనంతరం కోచింగ్ గురువు చంద్రమౌలిని వారిచేత సన్మానం చేయించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు. అలాగే జాతీయస్థాయిలో కూడ విజేతలుగా నిలిచి నంద్యాల జిల్లా ఖ్యాతి పొందాలని బాలికలు ఈ పోటీల్లో రాణించడం వల్ల అపద వచ్చినప్పుడు ఎలా ఎదుర్కొవాలన్న సహసం ఆత్మవిశ్వాసం, శారీర దృఢత్వం, కలిగి విద్యతో పాటు క్రీడలు కూడ చాల అవసరం. ఈసందర్భంగా కరస్పాండెంట్ అమీర్ బాషా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను ప్రొత్సహించి భవిష్యత్తులో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పాటుపడి సమాజానికి మంచిపౌరులుగా తీర్చిదిద్దామని తెలిపారు.

మండల అభివృద్ధికి అందరి కృషి

వెలుగోడు, నవంబర్ 23, ప్రభాతవార్తః మండల అభివృద్ధికి అధికారుల, ప్రజాప్రతినిధుల కృషి ఎంతో అవసరమని ఎంపీపీ లాలం రమేష్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంఓ ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు తమ శాఖపరమైన నివేదిక వెల్లడించారు. అనంతరం ఎంపీపీ లాలం రమేష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించి సమావేశం సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు నసిరుద్దిన్, జనాబ్‌రెడ్డి, ఎంపీడిఓ మదుసూధన్‌రె

పసితనానికి పసుపుతాడు వేస్తే కటకటాలే : సిడిపివో నాగమణి

-బాల్య వివాహాలను అరికడుదాం..18 ఏళ్లు నిండాకే అమ్మాయి పెళ్లి..

కోసిగి, నవంబరు 23, ప్రభాతవార్త
ఆట పాటలతో సరదాగా గడపాల్సిన పసితనానికి పెళ్లి అనే పసుపుతాడు వేస్తే వారు కటకటాల పాలవుతారని, అమ్మాయికి 18 ఏళ్లు వయస్సు వచ్చాకే వివాహం చేయాలే తప్ప బాల్యంలో పెళ్లి చేయరాదని, బాల్య వివాహాలను అందరు కలసికట్టుగా అరికట్టుదామని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రాలయం ప్రాజెక్టు సిడిపివో నాగమణి పిలుపునిచ్చారు..శనివారం కోసిగిలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయకుమారి, కాత్యాయిని, నాగలక్ష్మిల అధ్యక్షతన బాల్య వివాహాలపై పాఠశాల బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు..కస్తూరిబాగాంధీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ షాబానా అజ్మీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీడీపీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా సీడీపీవో నాగమణి మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లలు వివాహ వయసు తప్పనిసరిగా 18 సంవత్సరాలు పూర్తి కావాలని, అలాగే అబ్బాయి వయసు 21 సంవత్సరాలు దాటిన తరువాతనే వివాహాలు జరిగేలా అవగాహన కలిగి ఉండాలన్నారు.. బాల్యా వివాహాలు చట్టరీత్య నేరమని అలా చేసిన వారికి జైలు శిక్షతో పాలు జరిమాన ఉంటుందన్నారు.. ముఖ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు కూడా నేరమన్నారు.. చిన్న వయసులో వివాహం చేయడం వలన మాతృ, శిశువు మరణాలు జరుగుతాయని, తల్లి బిడ్డలకు ఆరోగ్య పరంగా మంచిది కాదన్నారు.. అంతేకాక చిన్న వయసులో గర్భదారణ చాలా ప్రమాదకరమని ఈలాంటి వారికి భవిష్యత్తు ఉండదన్నారు.. బాలికలు రక్తహీనత లోపంతో ఉండరాదని, ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు.. పసితనానికి పసుపుతాడు వేస్తే అలాంటి వారు ఎవరైనా సరే ఊచలు లెక్క పెట్టాల్సి ఉంటుందని, దీనికి తోడు రూ.లక్ష వరకు జరిమాన ఉంటుందన్నారు..
కొందరు తల్లిదండ్రులు అవగాహన లోపంతో బాధ్యత తీరుతుందనే భావనతో చిన్న వయస్సులోనే ఆడపిల్లలకు వివాహం చేయాలని తొందరపడుతున్నారని, ఈలాంటి తల్లిదండ్రులకు ఆడపిల్లలతో పాటు సంబందిత అధికారులు కూడా అవగాహన కల్పించాలన్నారు.. అనంతరం బాలికలతో పాటు అధికారులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు..ముఖ్యంగా బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసేందుకు తమ వంతు బాధ్యత వహించేలా ప్రతిజ్ఞ చేసారు.. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి ఎటిఎల్ కృష్ణయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, జయమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ బిసీఏ అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు..

26న చేపట్టే బంద్‌ను విజయవంతం చేయండి

ఆదోనిలీగల్, నవంబర్23, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26వ తేదీన ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.అజయ్‌బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని సూపర్‌బజార్, ఫర్టిలైజర్ హమాలీ, మార్కెట్‌యార్డు హమాలీ, రైలే స్టేషన్ ఆటో కార్మికుల అడ్డాల వద్దకు వెళ్లి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత కార్మికులు, కర్షకులు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ నష్టాల పేరుతో ప్రయివేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం బాధాకరమన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే సాధించుకున్న చట్టాలను మార్చి వేసి 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజిస్తూ కార్మికులను, కార్మికుల హక్కులను అణిచివేస్తున్నదన్నారు. రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమగ్ర సామాజిక సంక్షేమ చట్టాన్ని వర్తింపజేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగరాజు, ప్రధాన కార్యదర్శి వెంకన్న, భీమేష్, జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు, రామాంజనేయులు, భీమన్న, శ్రీనివాసులు, గుంటెప్ప, హనుమంతు, కృష్ణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నేడు బలిజ సంఘీయుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం

బనగానపల్లెరూరల్, నవంబర్23, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక నంద్యాల రహదారిలో గల కాశయ్యతోటలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా కార్తీకమాసంలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బలిజ సంఘం పెద్దలు తెలిపారు. నేటి ఉదయం 9గంటలకు ఆశ్రమ ప్రాంగణంలో గల ఉసిరి చెట్టు వద్ద మహిళలు కార్తీక పూజ నిర్వహిస్తారన్నారు. అనంతరం 10గంటలకు శ్రీకృష్ణదేవరాయ చిత్రపటం ముందు కార్తీక జ్యోతి ప్రజ్వలన గావిస్తారన్నారు. అలాగే 11గంటలకు కార్తీక వనభోజన ప్రాశ్యస్థి గురించి వి.రామశేషయ్య ప్రసంగిస్తారు. అలాగే 11.30గంటలకు కుటుంబ సభ్యులతో ఆత్మీయ పరిచయం, అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం ఉటుందన్నారు. మధ్యాహ్నం 1గంటకు కార్తీక వనభోజన కార్యక్రమం ఉంటుందని కావునా మండలలోని బలిజ సంఘీయులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని కార్తీక వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బలిజ సంఘం పెద్దలు కోరారు.

గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

వెలుగోడు, నవంబర్ 23, ప్రభాతవార్తః ఎన్ఆర్‌జిఎస్ నిధులతో మంజూరైన గోకులం షెడ్డు నిర్మాణానికి శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అన్నారం శశిరెడ్డి భూమి నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం పాడిపరిశ్రమ అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గోకులం షెడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రూ.2.30 లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏవరైనా ఉంటే వారికి కూడ గోకులం షెడ్డు నిర్మాణానికి అనుమతులు ఇప్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, తెలుగుదేశం పార్టీ నాయకులు హిదాయత్ అలి ఖాన్, మోమిన్ రసూల్, ఎల్లాల సురేష్, ధూపం రమణ, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐపిపిబి క్యాంప్‌ను పరిశీలించిన పోష్టల్ ఇన్స్‌పెక్టర్

నందికొట్కూరు,నవంబర్ 23,ప్రభాతవార్త:

పట్టణంలోని సబ్ పోష్టాఫీసులో జరుగుతున్న ఐపిపిబి మెగా క్యాంప్ కార్యక్రమాన్ని శనివారం పోష్టల్ ఇన్స్‌పెక్టర్ కె.రాఘవేంద్ర పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అంధించే సంక్షేమ పథకాల నిధులు ప్రజలకి చేరడానికి జిల్లాలోని ప్రతి పోష్టాఫీసులో ఐపిపిబి ఖాతాలు అర్హులైన ప్రజలకు తెరిచి వాటిని ఎన్‌పిసిఐ తో అనుసంధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీని కొరకు ఈ నెల ఆకరివరకు సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రతి పోష్టాఫీసులో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున అర్హులైన ప్రజలందరూ వారి ఆధార్ కార్డు, రూ.250 లు నగదు అలాగే మొబైల్ ఫోన్ తో వచ్చి ఖాతా చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో లస్కర్ మృతి

నందికొట్కూరుటౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త :

పట్టణంలోని మిడుతూరు రహదారిలోని ప్యారడైస్ ఫంక్షన్‌హాల్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లస్కర్‌గా పనిచేసే చెంచు నాగన్న మృతి చెందాడు. పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో నివాసం ఉండే చెంచు నాగన్న గురు రాఘవేంద్ర ప్రాజెక్టు సెక్షన్‌లో లస్కర్‌గా విధులు నిర్వహించేవాడు. శనివారం రహదారి దాటుతుండగా లారీ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనాధ వృద్ధులకు దుప్పట్లు అందించి మానవాత్వాన్ని చాటుకున్నారు

కోడుమూరు,నవంబర్ 23, ప్రభాతవార్త ః

స్థానిక స్నేహ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధలకు దుప్పట్లు అందించి మానవత్వాన్ని చాటుకున్న వారి కుటుంబం చల్లగా ఉండాలని వృద్ధులు దీవనెలు అందించారు. గత వారం రోజుల నుంచి ఎముకలను కొరికే చలితో జనజీవనం వణికిపోతుంది. ఇలాంటి శీతల వాతావరణంలో దిక్కు మొక్కులేని వారికి ఆశ్రయం కల్పించిన నిర్వాహకుల మందిరంలో ఉన్న 17 మంది వృద్ధులు ప్రతి రోజు చలితో అల్లాడుతున్నారు. ఈ ఇబ్బందులను గమనించిన పట్టణంలో భవాని మాలధరణలను స్వీకరించిన తెలుగుదేశం నాయకులు బడెసాగౌడ్ స్వామి వారి బృందం ముందుకు వచ్చి తన వంతు సహాయంగా చలితో అల్లాడి పోతున్న వారికి దుప్పట్లు అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇలాంటి వాటిపై ప్రతి ఒక్కరూ మానవతను చూపి ఆనాధలుకు అండగా నిలువాల్సిన బాధ్యతను మరువరాదని బడెసాగౌడ్ గుర్తుచేశారు. స్నేహ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సుభాషిణి మాట్లాడుతూ సాటి ఇబ్బందుల్లో ఉన్న సాటి మానవులను ఆదుకునేందుకు అప్పన్న హస్తం అందించేందుకు ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భవాని మాలధరలను స్వీకరించిన స్వాములు రాముడు,భాగ్యమ్మ, నరసింహాగౌడ్, మధుమతి,వీరేష్‌గౌడ్, హుస్సేన్,లక్ష్మన్న,భాస్కర్,రామాంజినేయులు, రామేశ్వరమ్మ, లక్ష్మీ,దేవమ్మ,చాకలి వీరేష్‌లు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల శ్రమదానం

చాగలమర్రి, నవంబర్ 23, ప్రభాతవార్తః

చాగలమర్రి పట్టణంలోని భవానీ నగర్‌లో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎస్ అస్సర్ బాషా 4వ ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా భవానీ నగర్‌లో రోడ్డుకు మట్టిని చదువు చేసి గుంతలను పూడ్చారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సహకారంతో పట్టణంలోని పలు వీధుల్లో సిసి రోడ్లు, మురుకిరోడ్లు కాల్వల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణంలో ప్రజలకు డ్రైనేజి, రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి ఉసేన్ వలి, హానీఫ్, ఖలీల్, రాజేంద్ర, టైలర్ ఖాదర్, నరసింహా, జట్టి సురేష్, మా బాష, చామల్, ఫరూక్, ఇర్షాద్, నూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు పెండింగ్ బిల్లులు త్వరితగతిన అందించాలి

పాములపాడు, నవంబర్ 23, ప్రభావార్తః ప్రధానమంత్రి అవాస్‌యోజన పథకం కింద గృహానిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు త్వరితగతిన బిల్లులు చెల్లించాలని నందికోట్కూరు డివిజనల్ హౌసింగ్ డిఈ నాగరాజు ఉపాధి సిబ్బందికి అదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓ చంద్రశేఖర్‌తో కలిసి ఉపాధి బిల్లులపై సమీక్షించారు. ఈసందర్భంగా హౌసింగ్ డిఈ నాగరాజు మాట్లాడుతూ పాములపాడు మండలంలో 363 మంది లబ్దిదారులకు ఉపాధి హామి పథకం కింద బిల్లులు చెల్లించాల్సి ఉందని త్వరితగతిన మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లుల ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు వివరించారు. అలాగే ఉపాధి సిబ్బంది గృహనిర్మాణాలను పరిశీలించి బిల్లులు అందించాలని వెల్లడించారు. ఈసమావేశంలో హౌసింగ్ ఈఈ శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకమాస వనభోజనం

– ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించిన మహిళలు
– పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సోదర సోదరీమణులు

గడివేముల, నవంబర్23, ప్రభాతవార్త;

గడివేముల మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఓంకారం క్షేత్రంలో కార్తీక వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు గంగా ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి కాయ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సోదరీమణులు ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం ఓంకారంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్తా మాట్లాడుతూ దాదాపు 65 మంది ఆర్యవైశ్య సోదర సోదరీమణులు కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారని, మున్ముందు ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు తమకు సహకరించలన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉదయగిరి శివయ్య, గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదనగుప్తా, ఉపాధ్యక్షులు ఈపూరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి రాచమడుగు రాంసాయి, కోశాధికారి రేవూరి మల్లికార్జున, కమిటీ మెంబర్లు సరహారి మల్లికార్జున, ఈపూరి మహేష్‌బాబు, రేవూరి షణ్ముఖసాయి, కొండా సాయికుమార్, మండలంలోని ఆర్యవైపు సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి : తహశీల్దార్ రమాదేవి

తుగ్గలి,నవంబరు 23,ప్రభాతవార్త :

18ఏళ్లు పైబడిన వారు ఓటు నమోదు చేసుకోవాలని తుగ్గలి తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రభుత్వ పాఠశాలలో రెండురోజుల పాటు ఏర్పాటు చేసిన ఓటు నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. అలాగే 108,109,110,111పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఓటు హక్కు ప్రతీక అని అన్నారు. గ్రామస్థాయి నుంచి దేశం వరకు పాలన వ్యవస్థను నిర్దేశించేది ఓటు హక్కు అని ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశ,రాష్ట్ర గతిని మార్చే శక్తి ఓటర్లదేనని అన్నారు. కావున అర్హులైన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నవీన్ పటేల్,వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్,బిఎల్ఓ వంశీ,డిజిటల్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన ఆహారం అందించండి : తహశీల్దార్

తుగ్గలి,నవంబరు 23,ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజన నిర్వాహకులు అందించాలని తహశీల్దార్ రమాదేవి సూచించారు. శనివారం తుగ్గలిలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన శుభ్రతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా మెనూప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరాతీయడం జరిగిందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్,వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు,నవీన్ పటేల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణం కొరకు విరాళం

మద్దికెర,నవంబరు 23,ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం తూర్పు రాజగోపురం నిర్మాణం కొరకు ముందుభాగమున ఉన్న స్థలం కొనుగోలుకు శ్రీ రంగనాథ స్వామి వారి భక్తులు ధర్మవరంకు చెందిన మామిళ్ల రామకృష్ణ వారి తల్లిదండ్రులు కీ.శే మామిళ్ల రంగప్ప,సాలమ్మల జ్ఞాపకార్థం రూ.20,116లు ఆలయ సిబ్బంది రాఘవేంద్రకు అందచేశారు. అలాగే తలారి దివాకర్ భార్య సులోచన రూ.25వేలు,బళ్లారికి చెందిన సురేష్ భార్య సుజాత రూ.20,116లను ఆలయ సిబ్బందికి అందచేశారు. మరింతమంది దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

వ్యవసాయ అధికారులకు నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమం

నంద్యాల టెక్కె, 23 నవంబరు, ప్రభాతవార్త:

నంద్యాల జిల్లా వనరుల కేంద్రంలో వీఏఏలు, వీహెచ్‌ఏలు, వ్యవసాయ అధికారులకు శనివారం నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచారు. కేంద్రం ఉప వ్యవసాయ సంచాలకులు సరళమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) వైవీ.మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు చేరవేయాలని, అలాగే సాగు చేస్తున్న పంటలకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలిపి నాణ్యమైన దిగుబడిని సాధించేలా కృషి చేయాలని తెలిపారు. రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతోపాటు రబీలో సాగు చేసిన శనగ, వరి, జొన్న, మినుము పంటలకు రైతులతో పంటల భీమా చేయించాలని సూచించారు. నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు డి.రాజశేఖర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ జాన్సన్, శాస్త్రవేత్త గాయత్రిలు రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న పథకాలు, రబీలో సాగు చేసిన పంటలకు ఈ-పంట దరఖాస్తు నమోదు గురించి, వరి పంటలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఇ.ప్రసాదరావు, హేమసుందర్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

ఎంఎంఆర్ వ్యాక్సిన్ మెగా శిబిరాన్ని ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లెరూరల్, నవంబర్23, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు శ్రీ కాత్యాయిని మెడికల్స్ అండ్ సర్జికల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఎంఎంఆర్ టీకా శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ మేరకు చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సి.ఎన్.ఆనంద్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ పర్లా దస్తగిరి, వైస్ చైర్మన్, కాత్యాయిని మెడికల్స్ అధినేత మారుతీ కుమార్, బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాషా, పేరుసోముల నాగరాజు తదితరులు విశిష్ఠ అతిథులుగా పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ మండల కన్వీనర్ సైపుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.650ల విలువైన ఎంఎంఆర్ టీకాలును బనగానపల్లె ప్రాంత ప్రజలకు ఉచితంగా అందజేసిన కాత్యాయిని మెడికల్స్ అధినేత మారుతీ కుమార్‌ను అభినందించారు. అలాగే ఎన్నో విశిష్ఠ సేవ కార్యక్రమాలకు కృషిచేస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ సంస్థలను కొనియాడారు. బనగానపల్లె నియోజకవర్గంలో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతపరుస్తామని అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామని ఆమె తెలియజేశారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి శనివారం ఉదయం 9గంటల నుండి 1గంట వరకు బనగానపల్లె కాత్యాయిని మెడికల్స్‌లో అందుబాటులో ఉంటామని అలాగే జబ్బులు రాకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో తొమ్మిది నెలల వయస్సు నుండి 14 సంవత్సరాల వయస్సు వరకు ప్రతిఒక్కరు ఎంఎంఆర్ టీకా వేయించుకోవడం మంచిదని ఆయన సూచించారు. దాదాపు రూ.650 నుండి రూ.800ల వరకు విలువచేసే టీకాను వేయడం వల్ల కలిగే ఉపయోగాలు, బాలికలకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయాలను వివరించారు. అలాగే రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి సేవలకు ప్రతిరూపమైన బీసీ కుటుంబ సభ్యుల సహకారంతో నియోజకవర్గంలో రెడ్‌క్రాస్ సేవలను విస్తరిస్తామని బీసీ ఇందిరారెడ్డి బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులను రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు సత్యనారాయణ, హనుమంతు, అమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గుండం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కొలిమిగుండ్ల, నవంబర్23, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె, ఉమ్మాయిపల్లె, అబ్దుల్లాపురం గ్రామాల పరిధిలో వెలసి ఉన్న శ్రీ గుండం ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస శనివారాన్ని పురస్కరిం చుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. కార్తీకమాసంలో శ్రీ గుండం ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించడం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం విదితమే. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. హరిభజనలతో స్వామివారి ప్రాంగణం కోలాహలంగా మారింది.

పంటల దిగుబడులపై రైతులతో అవగాహన సదస్సు

కోడుమూరు,నవంబర్ 23, ప్రభాతవార్త ః పంటల అధిక దిగుబడులను సాధించేందుకు రైతులతో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో యుపిఎల్ నిర్వాహకులు రైతులతో అవగాహన సదస్సును నిర్వహించారు. పంటల సాగుకు రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొంటే తప్ప దిగుబడులను సాధించలేరని, అందుకే ఈ విషయంపై రైతులు విత్తన ఎంపికపై అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుపిఎల్ ప్రతినిధులు ఎ.క్రిష్ణారావు,శ్రీనివాసరెడ్డి,శ్రీనివాసులు,స్థానిక సీడ్స్ డీలరు పరమేశ్వరరెడ్డి,చెన్నప్ప,స్వప్న సుధాకర్,అప్‌జిత్ సుబ్బారావు,శ్రీరామ,రామక్రిష్ణయ్య,హరి,శ్రీరాములు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల అభివృద్ధికి మినీ గోకులం అవసరం..

:- ఈఓపిఆర్‌డి బాలన్న,ఏపిఓ జుబేర్ అహ్మద్
చిప్పగిరి,నవంబరు 23,ప్రభాతవార్త

పాడి పశువుల అభివృద్ధికి మినీ గోకులం షెడ్లు చాలా అవసరమని గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని బాలన్న,ఏపిఓ జుబేర్ అహ్మద్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గోకులం షెడ్లు మంజూరైన వారందరు కూడా త్వరగా పూర్తిచేసుకుంటే ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లించటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. శనివారం దౌల్తాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్,టిడిపి నాయకులు మేకల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉపాధి హామీ

పంచాయతీ పోలీస్‌శాఖల మధ్య.. సమన్వయ లోపం..!

- ప్రయాణీకులకు ప్రాణసంకటం
- పట్టణ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేదెవరు

ఆలూరు రూరల్, నవంబర్23, ప్రభాతవార్త: పంచాయతీ, పోలీస్‌శాఖల మధ్య సమన్వయ లోపంతో ఆలూరు పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడంలేదు. ఆలూరు పట్టణంలోని ప్రధానంగా అరికెర రోడ్డులో పుణ్యక్షేత్రాలు ఉండడంతో అమావాస్య రోజున దేవరగట్టు మరియు షేషావలి, షాషావలి దర్గాలకు వెళ్లవలసిన భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ప్రతి బుధవారం ఆలూరులో వారపు సంత నిర్వహిస్తుండడంతో అదే రూట్‌లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వ్యాపారస్తులు, రైతులు వస్తుండడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ప్రధానంగా జాతీయ రహదారి 167 వెంట కొందరు దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. కాలానికి అనుగుణంగా పట్టణంలో విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడంతో పట్టణంలో ప్రజలు రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. నాడు ఆలూరు పట్టణం మధ్యలో నుండి భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. అనంతరం జాతీయ రహదారిలో విస్తరణలో భాగంగా గతంలో కొంత మంది బైపాస్ రోడ్డు నిర్మించాలంటూ టౌన్‌లో హైవే వస్తే ప్రమాదాలు జరుగుతాయని మొరపెట్టుకున్నా అప్పుడు అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో 167 హైవే రూట్ మ్యాప్ ప్రకారం భారీ వాహనాలు రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ఆలూరు పట్టణ వాసులు వాపోతున్నారు. అయినప్పటికి నిత్యం పట్టణానికి వచ్చేవారితో పట్టణంలో రద్దీ కొనసాగుతూనే ఉంది. అదికాక పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా మరి అరికెర రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో ఆ కాంప్లెక్స్‌కు ఎలాంటి ఏర్పాటు లేకపోవడంతో ఆ కాంప్లెక్స్‌లో గ్రామీణ బ్యాంకు మరియు ఫర్టిలైజర్స్ మరియు బట్టలషాప్‌లు, టీవీ షోరూమ్ లాంటివి ఉండడంతో ఆ దుకాణాలకు వచ్చే వ్యాపారస్తులు నడిరోడ్డు పైనే టూ వీలర్, ఫోర్ వీలర్స్‌ను పార్కింగ్ చేస్తుండడంతో వాహనదారులు, పాదచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుంది. వీటికి తోడు పట్టణంలో ప్రధాన రహదారి వెంట తోపుడుబండ్ల పై వివిధ రకాల వస్తువులను విక్రయించేందుకు చిరు వ్యాపారులు ప్రయత్నించడంతో పెరిగిన రద్దీతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. వీటితోపాటు అటు వైపు పాలిటెక్నిక్ కాలేజి, ఐటీఐ కాలేజి, గర్ల్స్ హైస్కూల్, మోడల్ స్కూళ్లకు వెళ్లే సమయంలో ఆటో వాళ్లు అడ్డదిడ్డంగా ఆటోలను పార్కింగ్ చేస్తుండడంతో విద్యార్థిని, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. అదికాక ప్రధానంగా ఆలూరు బస్టాండ్‌లో నడిరోడ్డులోనే పండ్లు, పూల వ్యాపారం నిర్వహిస్తుండడంతో మరియు ఆటో వారికి పార్కింగ్ లేకపోవడంతో వాటిని బస్టాండ్‌లో నిలుపుతుండడంతో ఇటు ప్రైవేట్ బస్సులు, అటు ప్రభుత్వ బస్సులు నడిరోడ్డు పైనే ప్యాసింజర్లను దింపుతుండడం, ఎక్కించుకోవడంతో వెనుక ఉన్న వాహనాలకు దారి ఇవ్వకపోగా గంటల కొద్ది రోడ్ల పై వేచి చూడాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. కనీసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ వాటిపై దృష్టిసారిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించడంలో ఎలాంటి ఆసక్తి చూపించడం లేదని ప్రయాణికులు, పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. వీటితోపాటు మెయిన్ బజారులో కొంత మంది వ్యాపారస్తులు వారి దుకాణం ముందే పార్కింగ్ ఏర్పాటు చేయడంతోపాటు దుకాణానికి సరుకులు తీసుకువచ్చిన వాహనాలను నడిరోడ్డు పైనే నిలుపుతుండడంతో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లేందుకు సిబ్బంది మరియు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదేమని కార్యాలయానికి వెళ్లేవారు దుకాణదారుడిని ప్రశ్నిస్తే వారి పై దుకాణదారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాపోతున్నారు. అయితే ఈ అంశం పై వివరణ కోరేందుకు ప్రభాతవార్త పంచాయతీ సెక్రటరీకి ఫోన్ చేయగా ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. దీంతో పట్టణ ప్రజలు ఇరుశాఖల సమన్వయ లోపంతో పట్టణ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుందని ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పోలీస్‌శాఖ సమన్వయంతో ప్రధాన రహదారి వెంట ఉన్న తోపుడు బండ్లను మరియు రోడ్డు మీద పండ్లు, పూలు అమ్మే వ్యాపారస్తులను తొలగించడంకాని, సర్దుబాటు చేయడంకాని చేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

భగవద్గీత భవిష్యత్తుకు దారి చూపుతుంది : సినీహీరో సుమన్

కర్నూలు విద్య, నవంబర్ 23, ప్రభాతవార్త: మనిషి ఉన్నతికి చదువు ఎంతో తోడ్పడుతుందని పునాది చదువు బలంగా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం పెద్ద కష్టం కాదని సినీ హీరో తల్వార్ సుమన్ పేర్కొన్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయంలో యువతరంగ్ 2024 ఇంటర్ కాలేజిట్ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో సుమన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భగవద్గీత ఒక మత గ్రంథం కాదని మనిషి కష్టసమయంలో ఉన్నప్పుడు గీతను చదివితే, వింటే సమాధానం దొరుకుతుందని వివరించారు. నేను జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని మనిషి జీవితమే ఒక పోరాటమని విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. నా జీవితం ఎందరికో ఆదర్శమని సినిమాల్లో యాక్టింగ్ అనుభవం లేకపోయినా తర్వాత కష్టపడి అన్ని భాషల్లో 800 సినిమాల్లో నటించి విజయం సాధించామన్నారు. తల్లిదండ్రులు గురువులు విద్యార్థి జీవితంలో ముఖ్యమైన వారని తెలిపారు. భారతదేశ సంపద అయిన యువతరం దేశ ఉన్నతికి కృషిచేయాలన్నారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడితే తన వాళ్ళనే ద్వేషిస్తారని ఈవిషయాన్ని గమనించాలన్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ సమాజంలో సమస్యలు లేని వ్యక్తి అంటూ ఉండడని వాటిని ఎదుర్కొని విజయం సాధించినప్పుడే శక్తి ఏమిటో నిరూపితం అవుతుందన్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు చేరుకున్నప్పుడే ఎక్కువ సంతోషిస్తామన్నారు. కుల సచివులు డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని చేరుకోవాలంటే సమయపాలన ముఖ్యమని ఈవిషయాన్ని విద్యార్థులు తెలుసుకున్నప్పుడే విజేతలు అవుతారన్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే మొదటిదైన క్లస్టర్ విశ్వవిద్యాలయం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు దేశ ఉన్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన అధ్యాపకులు విద్యార్తిని విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉప కులపతి ఓఎస్‌డి డా.ఎస్ ఎన్ బాష, పిఆర్‌ఓ డా.పార్వతి దేవి, ఏపీఆర్‌ఓ డాక్టర్ వింధ్య, వాసినీ డాక్టర్ వై శ్రీనివాసరెడ్డి సెక్రెటరీ స్పోర్ట్స్ బోర్డు డా.హెచ్ అక్తర్ భాను, డీన్ డా.మహమ్మద్ వాయిద్, డా. యల్లకృష్ణ, డా.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు మున్సిపల్, నవంబర్ 23, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు వైద్యాధికారులకు సూచించారు. స్థానిక స్టాంటాన్‌పురం నందు రూ.1.10 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం ఎంపీ బస్తిపాటి ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కమిషనర్ రవీంద్రబాబులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, డిఎంహెచ్‌ఓ డా.ఎల్ భాస్కర్, నగరపాలక ఎస్ఈ జి రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ గిరిరాజు, ఏఈ ఖాసిం వలి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం

- ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

ఆదోనిలీగల్, నవంబర్23, ప్రభాతవార్త; ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు హెచ్చరించారు. ఈ మేరకు శనివారం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా చట్ట బజార్‌లో వ్యాపారస్థులతో ఆయన సమావేశమై మాట్లాడారు. రోడ్లమీద ఎవరు కూడా వారి వస్తువులను అడ్డంగా పెట్టరాదన్నారు. రోడ్డును ఆక్రమించరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

మేజరు పంచాయితీ హద్దులు ఏర్పాటు ముళ్ల పొదలు తొలగింపు

కోవెలకుంట్ల, నవంబరు 23,ప్రభాతవార్త కోవెలకుంట్ల మేజరు పంచాయితీ పరిది హద్దులను ఈఓ ప్రకాశ్‌నాయుడు పారదర్శయములో ఏర్పాటు చేశారు. రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడలు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అదేశాలమేరకు కోవెలకుంట్ల మేజరు పంచాయితీ పరిది బనగానపల్లె కు వెళ్లు వేపు పరిదిన ఎంత ఒక్కడి వరకు అనే దానిని శనివారము గుర్తించారు. అనంతరము జేసిపితో అర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. ఈకార్యక్రమంలో తహశీలుదారు ప్రవాన్‌కుమారరెడ్డి, సర్వేయరు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ దొంగ.. అరెస్టు

- 12 మోటార్ సైకిళ్లు, ఒక ఆటో స్వాధీనం
- డిఎస్పీ బాబు ప్రసాద్

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 23, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అదేశాల మేరకు కర్నూలు నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో తరచుగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టుచేశామని కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్ తెలిపారు. శనివారం మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో మోటార్‌సైకిళ్ళ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అదేశాల మేరకు దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించడంతో తన ఆధ్వర్యంలో మూడవ పట్టణ సిఐ శేషయ్యతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం నగరంలోని స్థానిక నంద్యాల చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు చేపడుతుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించారన్నారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. అతన్ని పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించగా సదరు వ్యక్తి నంద్యాల జిల్లా దోన్ పట్టణం కొండపేటకు చెందిన నాగుల వినయ్‌గా గుర్తించారన్నారు. సదరు వ్యక్తి 13 కేసుల్లో నిందితుడిగా గుర్తించామన్నారు. ఈకేసులో 12 మోటార్ సైకిళ్ళతో పాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి మొత్తం విలువ రూ.9.10 లక్షలు ఉంటాయన్నారు. ముద్దాయిని రిమాండ్‌కు పంపి తదుపరి ఇతర కేసుల్లో ఇంకా అతని హస్తం వుందా అన్నవిషయాలపై విచారిస్తామని తెలిపారు. ఈకేసులో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన ఎస్ఐ మన్మద విజయ్, సిబ్బంది రంగారావు, బాలప్రసాద్ సింగ్, తిరుమలేష్, వీరేష్, కిరణ్, నాగరాజు, సిసిఎస్ సిబ్బంది నాగరాజు, శేఖర్, శివలను అభినందించారు. వీరికి రివార్డులు అందించడానికి ఎస్పీకి నివేదిస్తామని తెలిపారు.

త్రాగు, సాగు నీటి కాలువలో సెప్టిక్ వ్యర్థాలు

: కెసి కెనాల్ నీటిని తాగు నీటిగా వాడుకొంటున్న పల్లె సీమలు..?

: ఇలాంటి నీచులను ఏమనాలి..!?

నంద్యాల, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి : మనుషులు తాగు నీటిలో సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు కులుపుతున్న దుర్మార్గులు మనుషులా లేక జంతువులు అన్నాలో అర్థము కావడము లేదు.జిల్లా సర్వోన్నతాదికారి కార్యాలయంకు కూత వేటు దూరము నిత్యము ఈ నీచమైన పనులు కొందరకు చేస్తు పల్లెసీమలో ఉన్న మనుషుల ప్రాణాలకు ముప్పు తెస్తున్న వైనము నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఫ్లైవర్ వంతెన వద్ద నిత్యము జరిగే తంతు ఇది.నంద్యాల జిల్లాలో నేటికి పల్లెల్లో కుందూ, కెసి యస్‌ఆర్‌బిసి నీటిని తాగు నీటిగా వాడుకుంటున్నారు. మినరల్ నీటిని వాడటముతో మనుషులకు లేని జబ్బులు,కీళ్ల నొప్పులు ప్రభలుతున్నాయనే ఉద్దేశ్యంతో చాలా పల్లెల్లో తాగు నీటి కొరకు కెసి,కుందూను అశ్రయిస్తున్నారు. అలాంటి తాగు నీటి అవసరాలకు ఉపయోగపడే కెసిలో సెప్టికి వ్యర్థాలను కలుపుతూ మనుషులు ప్రాణాలు ముప్పుతెస్తున్నారు నంద్యాల పట్టణంలోని నూనెపల్లె కలెక్టరు కార్యాలయం, మెడికల్ కాలేజి వద్ద నిత్యము పగలు రాత్రి అనే తేడా లేకుండా కలుపుతున్నారు.ప్రతి రోజు సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను డ్రమ్ములో తీసకుని వచ్చి మెడికల కాలేజి పక్కన ఉన్న కాల్వలో యద్దేచ్ఛగా పోస్తున్నారు. ఈ కాల్వ కింద పలు గ్రామాలోని కొందరు ప్రజలు నేటికి ఈ నీటిని తాగు సాగు నీటి అవసరాలకు వాడుతున్నారు. సెప్టిక్ వ్యర్థాలు కలుస్తున్నాయని తెలియక పాపాము పల్లె ప్రజలు లేని కానరాని జబ్బులను కొని తెచ్చుకుంటూన్నారు. నంద్యాలో సెప్టిక్ యజమానులు ఇస్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలను పడేస్తున్నారు. దానిని నివారించాల్సిన మున్సిపల్ వానటరీ అదికారులు పట్టించుకోక పోవడము దారుణం గతంలో సెప్టిగ్ ట్యాంక్ యజమానరులు మున్సిపాల్టి అనుమతులు తీసుకుని వ్యర్థాలను దూర ప్రాంతాల వద్ద వదలి వెల్లేవారు ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేవు కాని తాగు నీటి కలుషితము చేస్తున్న చూస్తు ఊరకున్నారు. ఇలాంటి మనుషులు కాని మనుషులపై ఏమి చర్యలు తీసుకోవాలలో మీరు నిర్ణయించాలి

మిగులు భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

హోళగుంద, నవంబర్23, ప్రభాతవార్త: మిగులు భూముల సమస్యలు, రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదోని డివిజన్ సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక తహసీలార్ కార్యాలయంలో తహసీల్దార్, వీఆర్వోలతో మండలంలో ఉన్న ప్రధాన సమస్యల పై సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్షించారు. ఇటీవలే గ్రామసభలు ఏర్పాటుచేసి రైతుల నుండి అర్జీలు స్వీకరించిన గ్రామాల్లో వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. అలాగే ఆన్‌లైన్ నందు మిగులు భూములుగా నమోదైనవి వాటిని కూడా దశల వారిగా పరిష్కరించాలన్నారు. మండలంలోని నాగరకన్ని, సులువాయి గ్రామాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ప్రధాన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అలాగే మండల కేంద్రమైన హోళగుందలోని ఎన్ఏ అయిన ల్యాండ్లను పరిశీలించి పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, వీఆర్వోలు నాగరాజు, తిప్పన్న, విలేజ్ సర్వేయర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంటు టీచర్స్ సమావేశానికి ప్రణాళిక సిద్ధం చేయండి

నంద్యాల, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి డిశంబరు 7వ తేదిన జిల్లాలోని అన్ని ప్రభుత్వం పాఠశాల్లో మెగా పేరెంటు,టీచర్స్ సమావేశాన్ని నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి యంఈఓలు, పాటశాల ప్రదానోపాధ్యాయులను అదేశించారు. శనివారము కలెక్టరేట్‌ని ఎన్ఐసి కాన్ఫరెన్సు ద్వారా మెగా పేరెంటు, టీచర్స్ మీటింగు యాఓన్ ప్లాన్‌పై దిశా నిర్దేశం చేశారు. డిఈఓ జనార్దనరెడ్డి సమగ్ర శిక్షణ అబియాన్ అదికారి లలిత తదితరులు పాల్గొన్నారు..ఈసందర్భమగూ కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంటు టీచర్స్ సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వమించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి షెడ్యూల్ విడుదల చేసిందని ఈ మేరకు అన్ని పాఠశాల్లో మెగా పేరెంటు సమావేషమునిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని యంఈఓలు, హెడ్మాస్టర్‌లను అదేశించారు.ప్లెక్సీ పై ఎలాంటి పోటోలు లేకుండా రేవలము పిల్లల బంగారు భవిషత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే నినాదముతో తయారు చేసి వేదికపై ప్రదర్శించాలన్నారు. అతిధులను వేదికపైకి అహ్వానించి బెకేలు ఇవ్వకుండా కేవలము రెండు లేదా మూడు పుష్పాలను మాత్రమే అందించి స్వాగతము పలకాలన్నారు. ఇందుకు సంబందించిన అహ్వాన పత్రికలు ప్రి పేరెంటుకు అంద చేయడముతో పాటు ప్రజాప్రతినిదులు దాతలు పూర్వపు విద్యార్థులకు కచ్చితంగా చేరేలా చర్యలు తీసుకోవాలని యంఈఓలు, పాఠశాల ఉపాద్యాయులను కలెక్టరు అదేశించారు. పాటశాల గదులతో పాటు పరిసర ప్రాంతాలలోఒ 100 శాతము పరిశుబ్రత చర్యలు ముమ్మరంగా చేపట్టి స్థానికంగా లభ్యమయ్యే పుష్పాలతో పాటశాలను సుందరీకరించాలన్నారు సమావేశంలో వార్షిక పాఠ్యప్రణాళికతో పాటు పోటీ పరిక్షలకు అవసరమయ్యే అదనపు ప్రణాళికపై కూడా చర్చా గోష్టులు జరపాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాద్యాయుల మద్య సంబంద బాందవ్యాలు ఉండాలన్నారు. సమావేశాలకు హాజరైన తల్లిదండ్రులకు అహ్వానితులకు డొక్కా సీతమ్మ మద్యాహ్నం బడి భోజనముతోపాటు అదనపు అమార పదార్థాలను జోడించి శుభ దిన్ బోజనము ఏర్పాటు చేయాలని కలెక్టరు అదేశించారు. కటాయించిన బర్జెట్‌కు అదనపుంగా పూర్వవిద్యార్థులు దాతలు సహకారము తీసుకుని పేరెంటు కమటి మీటింగు ను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. ఇందుకోసం ఇన్విటేషన్ రిసెప్షన్: కమిటి బర్జెట్ కమిటి కొనుగోలు పాఠశాల సుందరీకరణ పర్యావరణ భద్రత విద్యార్థి పురోగతి నివేదికలు స్టేజ అడియో విజువలల్స సెటప: సీటింగ్ అమరిక ఫుడ్ అండ్ వాటర్ క్రమశిక్షణ అండ్ పార్కింగ్ మీడియా కవరేజ్ తదితర కమిటిలు ఏర్పాటు చేసి పగడ్బందీ నిర్వహణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టరు తెలిపారు. ఉదయం 9గంటలనుండి మద్యమ్నాము ఒంటి గ్ట వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారము కార్యక్రమాలు జరిపి మెగా పేరెంటు, టీచర్స్ కమిటి మీటింగువిజయవంతము చేయాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు.

టిడిపి నాయకులు సాయివిజయ్ గుండెపోటుతో.. మృతి

: సాయివిజయ్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు : నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య

పగిడ్యాల, నవంబరు 23, ప్రభాతార్త నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌కు చెందిన తెలుగుదేశం నాయకులు గుజ్జుల బోయ సాయివిజయ్ (65) శుక్రవారం రాత్రి 12గంటల అనంతరం గుండెపోటుతో స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు వెంకటేష్, కూతుళ్లు రేణుకాఎల్లమ్మ, తులసి, లక్ష్మి కలరు. సాయి విజయ్ రాత్రి బాతురూము వెళ్లి బయటకు వచ్చి నిద్రపోతున్న తన కుమారుడు వెంకటేష్‌ను తట్టిలేపారు. అప్పటికే నోట మాటలు రాకపోవడంతో కుమారుడు వెంకటేష్ తండ్రి పరిస్థితిని గమనించి తల్లి వెంకటేశ్వరమ్మ, భార్య సుహాసినికి విషయం చెప్పి హుటాహుటీన సమీపంలో ఉన్న ఆర్‌ఎంపి డాక్టర్‌ను తీసుకొని వచ్చేలోపు గుండెపోటుతో మృతి చెందారు. దీంతో సాయి విజయ్ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గుజ్జుల బోయ సాయి విజయ్ అలియాస్ చాపల విజయుడు కర్నూలు, నంద్యా జిల్లాల పలుప్రాంతాల వ్యాపారస్తులతో మంచి పరిచాయాలున్నాయి. చాపల వ్యాపారం చేయడంతో సాయి విజయ్‌కి చాపల విజయుడుగా అందరికి సుపరిచితుడు. చాపల వ్యాపారం చేయడం వల్ల వచ్చిన ఆదాయంతో గ్రామంలో తనకు తొచిన విధంగా కులంమతం అనేబేదంలేకుండా సహాయ సహకారాలు అందించేవారు. నెహ్రూనగర్ గ్రామ శివారులో సాయిబాబ అలయం దాతల గ్రామస్తుల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచాళాలు సేకరించి జిల్లాలోనే కనివిని ఎరుగని రీతిలో సాయిబాబ ఆలయ నిర్మాణంలో కీలకభూమిక సాయివిజయ్ పోషించారు ఆలయాన్ని చూడటానికి వివిధప్రాంతాలను నుండి సందర్శకులు వచ్చివెళ్తుంటారనీ గ్రామస్తులు పలువురు తెలిపారు. సాయివిజయ్ మంచితనానికి మారుపేరు మంచి గుర్తింపు కలిగిన చాపల విజయుడు మృతి చెందడంతో కాలనీలో విషాదచాయలు అలముకున్నాయి.సాయి విజయ్ మృతి చెందిన సమాచారం తెలియడంతో ఎంఎల్ఏ జయసూర్య సాయివిజయ్ భౌతిక కాయాన్ని సంద్శచి పూలమాలువేసి నివాళ్లు అర్పించారు. కుటుంబసభ్యులను పరమార్శించారు. సాయి విజయ్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షుడు వెంకటశివారెడ్డి, పగిడ్యాల సింగిల్ విండో మాజీ ప్రసిడెంటు, గ్రామమాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాసులు, మాజీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి,లోకానందరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, వెంకట్రామి రెడ్డి, శివారెడ్డి, జిన్ను రామిరెడ్డి, ఎంపిటిసి చంద్రమోహన్, సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాద్, చాకలి రామస్వామి,నందికొట్కూరు టిడిపి మండల అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, హరీశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం అత్యక్రియలు నిర్వహించి చివరిసారిగా సాయివిజయ్‌కి కులమాతాలకు అతీతంగా స్నేహితులు కుటుంబసభ్యులు గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.